## బతుకమ్మ చీరలు పంపిణీ



మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎర్రగడ్డ, అక్టోబర్ 8: ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు ఆదివారం బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలోని పలు చోట్ల బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎర్రగడ్డ డివిజన్ ఓల్డ్ సుల్తాన్‌నగర్, బోరబండ డివిజన్ రాజ్‌నగర్, వినాయకరావునగర్, బంజారానగర్, సాయిబాబానగర్, ఎన్ఆర్ఆర్ పురం సైట్-1 కాలనీ, వీకర్‌సెక్షన్, సైట్-3 కాలనీ తదితర ప్రాంతాల్లోని కమ్యూనిటీహాళ్లలో చీరల పంపిణీ వద్దకు మహిళలు అధిక సఖ్యలో తరలి వచ్చారు. రాజ్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఈ పంపిణీకి బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జైభీమ్ యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ సుశీల, ధనమ్మ తదితరులు సిబ్బందికి సహకరించారు.

## అనాథలకు అన్నదానం



పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రోడ్ల పక్కన ఉంటూ ఆకలితో అలమటించే వృద్ధులను, నిరాశ్రయులను, దివ్యాంగులను పలకరించి వారికి భోజనం సమకూర్చామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు పావని తెలిపారు. -బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 8

## పేదలకు ఉచిత వైద్య పరీక్షలు




నిరుపేదలకు ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్న ఎస్ఆర్‌నగర్‌లోని మాగ్నస్ డయాగ్నస్టిక్స్ నిర్వాహకులను మాజీ కార్పొరేటర్ శేషుకుమారి అభినందించారు. పేదలకు వైద్య పరీక్షలు భారంగా మారుతున్న పరిస్థితుల్లో మురికివాడల్లోకి వెళ్లి అక్కడే వారికి పలు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తుండటం పేదలకు ఎంతో ఆసరాగా ఉందన్నారు. ఆదివారం జరిగిన మాగ్నస్ ద్వితీయ వార్షికోత్సవాల్లో పాల్గొని నిర్వాహకులు సింగం శ్రీనివాస్‌రావును అభినందించారు. - అమీర్‌పేట్, అక్టోబర్ 8


**PUBLIC NOTICE**

The General Public are hereby informed that Sri Vegunta Surya Prakash Rao S/o. V Kaleswara Rao, aged around 62 years residing at Door No: 7-1-64/1, Flat No. 302, Chamundeswari Towers Dharam Karan Road, Ameerpet, Hyderabad-500016 is the owner of Plot No. 19 & 21, situated in S/No. 30 & 31, Guttalabegampet Village, Serilingampally Mandal & Municipality, Ranga Reddy District admeasuring 432 sq yds, he having purchased the same from E Budamma & others vide Registered Sale Deed bearing DOC NO 1165/89 dated 1st Feb 1989, duly registered at Sub Registrar Office, Ranga Reddy District. The above said sale deed has been lost or misplaced and could not located till date. Mr V Surya Prakash Rao has filed a police complaint with the SR Nagar Police Station, Hyderabad, Telangana, regarding the loss of the above referred sale deed but could not be traced. The General Public is hereby requested to inform the undersigned, if you have any information regarding the said sale deed. The general public is also hereby cautioned against its fraudulent usage by any unauthorized persons.
In case any person has any interest or claim over the property derived through the missing sale document, they may submit the same to the undersigned within 15 days from date of this notice, failing which, it is deemed that there is no claim and any subsequent claim will not be entertained.

Sd/- **G.V.S. NAGESWARA RAO**
ADVOCATE
Flat No.402, 4th Floor, R.R.Residency, Opp. Care Multi-Specility Clinic, Main Road, Srinagar Colony, Hyderabad - 500073. Cell: 9490213911


## ఆలయ కార్యవర్గం ఎన్నిక

ఎర్రగడ్డ, అక్టోబర్ 8: ఎర్రగడ్డ డివిజన్ శంకర్‌లాల్‌నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయ నూతన కమిటీని బస్తీ వాసుల సమక్షంలో ఏర్పాటు చేయటానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా చైర్మన్‌గా రాజశేఖర్‌నాయుడు ఆదివారం నియమితులయ్యారు. మిగతా కమిటీ కార్యవర్గాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు నాయుడు పేర్కొన్నారు. చైర్మన్‌ను ఆలయం వద్ద సన్మానించారు. మాజీ చైర్మన్లు సీతారాం, రాము, సెబాస్టిన్, శంకర్‌నాయక్, యాదగిరి, రమణ, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# లీలానగర్ అభివృద్ధి ఘనత బీఆర్ఎస్‌దే

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- కాలనీ నివాసితులతో సమావేశం




లీలానగర్ నివాసితుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, అక్టోబర్ 8 : గత పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా లీలానగర్ దశాబ్ద కాలం క్రితం వరకు ఎలా ఉండేదో ఇక్కడి వారికి గుర్తుండే ఉంటుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం లీలానగర్‌లోని సన్‌రైజ్ అపార్ట్‌మెంట్స్, ఇంపీరియల్ ప్రెస్టిజియస్ అపార్ట్‌మెంట్ల స్థానిక నివాసితులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ ఎక్కడ చూసిన గోతులు తేలిన రోడ్లు, మురుగునీరు రోడ్లపై పారుతుండటం, వరద ముంపు సమస్యలు, పచ్చదనం లేని పార్కులతో కాలనీలో అస్తవ్యస్త పరిస్థితులుంటే, 2014లో తాను ఎమ్మెల్యేగా వచ్చిన తరువాత కోట్లాది నిధులు వెచ్చించి ఇక్కడి పరిస్థితులను చక్కదిద్దడం జరిగిందన్నారు. కాలనీలో వరద ముంపు తీవ్రతను పరిష్కరించడంతో పాటు డ్రైనేజీ నూతన పైపులైన్ల వ్యవస్థను అభివృద్ధి చేశామని, గోతులు తేలిన రోడ్లను కొత్తగా రోడ్లతో అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. గత పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన లీలానగర్ పార్కును కూడా తామే అభివృద్ధి చేశామన్నారు. లీలానగర్‌ను సకల వసతులతో కూడిన కాలనీగా తీర్చిదిద్దిన ఘనత కేవలం బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. తమ సమస్యలు పరిష్కరించే వారెవరో, ఎవరు మాటలతో కాలయాపన చేసే వారో ప్రజలు గుర్తించాలన్నారు. అమీర్‌పేట్ కార్పొరేటర్‌గా నిత్యం ప్రజల్లో ఉంటున్న శేషుకుమారిని కాదని కల్లబొల్లి మాటలు చెప్పే వారిని ఆదరించిన ప్రజలు, ఓడిన కూడా ఇప్పటికీ అందుబాటులో ఉంటున్నది ఎవరో ఒక్కసారి ఆలోచించాలన్నారు. అందుకే పని చేసే వారిని గుర్తించి ఆదరించాలని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడి ప్రాంతీయులతో పాటు దేశ నలుమూలల నుంచి వచ్చిన వారంతా ఎటువంటి బేధ భావాలు, ఇబ్బందులు లేకుండా చక్కటి వాతావరణంలో తమ వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునేందుకు అనువైన వాతావరనాన్ని కల్పించడమే తెలంగాణ సీఎం కేసీఆర్ సంకల్పమని, ఆ దిశగానే తెలంగాణ ప్రభుత్వ విధానాలు ఉంటాయన్నారు. అనంతరం రాత్రి సమయాల్లో కాలనీ రోడ్లపై అపరిచిత వ్యక్తులు ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, స్థానికులు కానికొందరు అక్రమ పార్కింగ్‌లతో ఇబ్బందులు పెడుతున్నారని, కాలనీల్లో వీధిదీపాలు వెలగడం లేదంటూ కాలనీ వాసులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ అక్కడే ఉన్న సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, కాలనీ అధ్యక్షులు మహేశ్వరి స్వరూప్, వినీత్ మహేశ్వర్, ఉత్తమ్‌కుమార్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు హనుమంతరావు, సంతోష్ మణికుమార్, గులాబ్‌సింగ్ రాజ్‌పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

### అండగా ఉంటా.. ఆదుకుంటా

బన్సీలాల్‌పేట్: నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని బర్కాల బస్తీలో కార్పొరేటర్ హేమలతతో కలిసి నూతన సీవరేజీ పైపులైన్ పనులను ప్రారంభించారు. బస్తీకి వచ్చిన మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ బస్తీ ప్రజలకు ఏ అవసరం వచ్చిన, ఎలాంటి ఆపద వచ్చిన తాను సొంత అన్నయ్యలాగా అండగా ఉన్నానని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు చాలా బస్తీలలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని, తన దృష్టికి ఎలాంటి ప్రజా సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బస్తీ అధ్యక్షుడు నరేశ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండునాయక్, జలమండలి సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

### యువతకు ప్రోత్సాహం అందిస్తాం

బన్సీలాల్‌పేట్‌లోని సీ-క్లాస్‌కు చెందిన యువకులు ఆదివారం మంత్రి తలసానిని కలిశారు. ఎన్నో ఏండ్ల క్రితం నిర్మించిన ఆంజనేయ యువజన సంఘం భవనం శిథిలావస్థకు చేరిందని, దానిని పునర్నిర్మించాలని వారు కోరారు. తప్పకుండా తాను సహకరిస్తానని మంత్రి వారితో అన్నారు. ప్రభుత్వం ద్వారా బస్తీ యువతకు అన్ని రంగాలలో ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకుడు జ్ఞాని, బస్తీ వాసులు సంజీవ్, కార్తీక్, రఘు, జగదీశ్, శివన్, సునీల్, నాగరాజ్, కిరణ్ ఉన్నారు.



బర్కాల బస్తీలో స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన బన్సీలాల్‌పేట్ సీ-క్లాస్

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

వెంగళరావునగర్, అక్టోబర్ 8 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ కృష్ణకాంత్ పార్క్ వద్ద బతుకమ్మ సంబురాలకు తరలివచ్చిన ఆడబిడ్డలకు ఆయన బతుకమ్మ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు ప్రభుత్వం చేనేత చీరలను పంపిణీ చేస్తుందన్నారు. బతుకమ్మ గేయాల్లో కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి భావం ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం అందరూ కలిసి మెలిసి బతుకమ్మ వేడుకలను ఆనందోత్సహాలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన కానుకలను 2,500 మంది ఆడబిడ్డలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు, జీటీఎస్ దేవాలయం చైర్మన్ చిన్న రమేశ్,మాజీ కార్పొరేటర్ శ్యామ్‌రావు,డాక్టర్ అఫ్తాబ్, రామకృష్ణ, వేణుగోపాల్, సురేశ్, పూజారి బాలరాజ్, పవన్, సత్యనారాయణ, కిట్టు, శ్రీకాంత్, వెంకటమ్మ కట్ట, లక్ష్మి, నర్సింగరావు, నాగార్జునరెడ్డి, వెంకటేశ్, సునీత తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్,కార్పొరేటర్ దేదీప్య



బతుకమ్మ వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు